## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**భువనగిరి:** పట్టణంలోని ప్రధాన రహదారిపై విద్యుత్ టవర్స్‌కు 33, 11 కేవీ లైన్‌ను షిఫ్ట్ చేస్తున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సాయికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక శిల్ప హోటల్ నుంచి రైతు బజార్ వరకు విద్యుత్ లైన్ షిఫ్ట్ కారణంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పట్టణంలోని తాతానగర్, శిల్పహోటల్ వెనుక భాగం, ఎల్‌ఐసీ ఆఫీస్, పట్టణ పోలీస్ స్టేషన్, రైతు బజార్ ఏరియాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు విద్యుత్ సరఫరాలో జరిగే అంతరాయానికి సహకరించాలని కోరారు.

**చౌటుప్పల్ మండలంలో..**

**చౌటుప్పల్ రూరల్:** చౌటుప్పల్ మండలంలోని ఎస్.లింగోటం, దండు మల్కాపురం, డి.నాగారం ఇండస్ట్రీయల్,పోచంపల్లి మండలం దోతిగూడెం ఇండస్ట్రీయల్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్లను కొట్టడం, లైన్ల మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరాఫరా నిలిపి వేస్తున్నట్లు చౌటుప్పల్ ఏఈ ఆర్.సతీష్ తెలిపారు. ఆయా ఫిడర్ల పరిధిలోని ప్రజలు సహకరించాలని కోరారు.

### సీపీఎం మండల కార్యదర్శిగా బొడ్డుపల్లి వెంకటేశం



**రామన్నపేట:** సీపీఎం మండల కార్యదర్శిగా మునిపంపుల గ్రామానికి చెందిన బొడ్డుపల్లి వెంకటేశం వరుసగా రెండవసారి ఎన్నికయ్యారు. ఈ నెల 8న రామన్నపేటలో జరిగిన పార్టీ మండల మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శివర్గ సభ్యులుగా జెల్లెల పెంటయ్య, కూరెళ్ల నర్సింహాచారి, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, కల్లూరి నాగేష్, కందుల హన్మంత్, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులుగా మీర్‌ఖాజాఅలీ, గాదె నరేందర్, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్, నాగటి ఉపేందర్, ఎండీ రషీద్, వేముల సైదులు, మేడి గణేష్, గొరిగె సోములు, బొడిగె రజిత, ఎర్రోళ్ల లక్ష్మమ్మలను ఎన్నుకున్నారు.

### కేంద్ర నిధులతోనే పట్టణ అభివృద్ధి

**భువనగిరిటౌన్:** కేంద్ర ప్రభుత్వం నిధులు, ప్రజలు కడుతున్న పన్నులతోనే భువనగిరి పట్టణ అభివృద్ధి చెందుతుందని మున్సిపాలిటీ 13వ వార్డ్ కౌన్సిలర్ కవితానరసింహాచారి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్ అన్నారు. శనివారం 13వ వార్డులో మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, బాల నరసింహ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### ఘనంగా ఉర్దూ దినోత్సవం

**భువనగిరిటౌన్:** అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవాన్ని శనివారం భువనగిరి పట్టణంలోని జలీల్ పురలో గల ఖదీం జామియా ఇస్లామీయ అరేబియా స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉర్దూ కవి అల్లామా ఎక్బాల్ చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరీ, ముస్తాక్ చౌదరి, రహమాన్, రహీమ్ ఉద్దీన్, మౌలానా షోయబ్ ఉర్ రహ్మాన్, మౌలానా దస్తగీర్, హసనుద్దీన్, సుజా ఉద్దీన్ పాల్గొన్నారు.

### పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు ఉపాధి



డి.రేపాకలో ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్ తదితరులు


**అడ్డగూడూరు :** పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండలంలోని డి.రేపాక గ్రామంలో పరిశ్రమల స్థాపనకు ప్రతినిధుల బృందంతో కలిసి ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో మండలంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, నాయకులు ఇటికాల చిరంజీవి, లింగాల నర్సిరెడ్డి, బాలెంల విద్యాసాగర్, గోలి రామం రెడ్డి, పరుశురాములు, వెంకన్న పాల్గొన్నారు.

### వలిగొండలో ఘనంగా కోటి గౌరమ్మల వేడుకలు

**వలిగొండ :** కార్తీక మాసం సందర్భంగా ఆర్య వైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి, శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయ ఆవరణలో ఉసిరి చెట్టు వద్ద దీపారాధన నిర్వహించారు. అనంతరం కోటి గౌరమ్మల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీకటిమల్ల వీణ, గజ్జల అరుణ్ జ్యోతి, గౌరిశెట్టి మానస, బచ్చు స్వాతి, పోకల రజిత, గౌరిశెట్టి పారిజాత, గట్టు పారిజాత, వసంత, అంబికా, డొగిపర్తి స్వాతి, చీకటిమల్ల పద్మ, అరుణ, పావని, మానస, మౌనిక పాల్గొన్నారు.

# తలాపునే చెరువు.. సాగునీరు కరువు

- జీడు భూములుగా మారుతున్న పంట పొలాలు
- రాఘవాపురంలో ఏటా తగ్గుతున్న సాగు విస్తీర్ణం
- మొగుళ్లచెరువు నుంచి నీటిని అందించాలని రైతుల వేడుకోలు



రాఘవాపురానికి అరకిలో మీటరు దూరంలో నిండుగా ఉన్న మొగుళ్ల చెరువు



బీడు భూములుగా మారిన పంటపొలాలు

**ఆత్మకూరు(ఎం):** ఆత్మకూరు(ఎం) మండలం రాఘవాపురం గ్రామానికి తలాపునే చెరువు ఉన్నప్పటికీ సాగు, తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామానికి అరకిలో మీటరు దూరంలో చెరువు ఉన్నా..ఆ జలాలు కాల్వ ద్వారా మోత్కూరు మండలం పాలడుగు చెరువులోకి వెళ్తున్నాయి. ప్రస్తుతం నర్సాపురం నుంచి బీమలింగం ఫీడర్ కాల్వ ద్వారా గ్రామానికి అరకొర సాగునీరు అందుతుండటంతో గ్రామ పరిధిలోని కుంటలు నిండడడం లేదు. సాగునీరు అందక గ్రామంలో పచ్చని పంట పొలాలు బీడు భూములుగా మారుతున్నాయని రైతులు వాపోతున్నారు.

**అరకొరగా సాగునీరు**

వలిగొండ మండలం తుర్కపల్లి జంక్షన్ నుంచి బీమలింగం ఫీడర్ చానల్ కాల్వ ద్వారా రాఘవాపురం గ్రామానికి సాగునీరు వస్తుంటుంది. అయితే పైభాగంలో ముద్దాపురం వద్ద రైతులు అనధికారికంగా కాల్వలు తవ్వడంతో రాఘవాపురం గ్రామానికి సాగునీరు అరకొరగానే అందుతుంటుంది. ఈవిషయమై గతంలో ఐబీ అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. దీంతో సాగునీరు సక్రమంగా రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**తగ్గుతున్న సాగు విస్తీర్ణం**

బీమలింగం ఫీడర్ చానల్ కాల్వ ద్వారా సాగునీటి కాల్వ ఉన్నప్పటికీ అరకొరగా సాగునీరు అందుతుండటంతో రాఘవాపురం పరిధిలో సాగువిస్తీర్ణం తగ్గుతుంది. గ్రామంలో మొత్తం 700 ఎకరాల వ్యవసాయ సాగువిస్తీర్ణం ఉంటుంది. 2021లో 470.35 ఎకరాలు, 2022లో 447.32 ఎకరాలు, 2023లో 410.09 ఎకరాలు సాగు చేయగా ఈ సారి 310.21 ఎకరాలు మాత్రమే సాగు చేశారు.

**మొగుళ్లచెరువు నుంచి కాల్వ తీస్తే..**

గ్రామానికి అరకిలో మీటరు దూరంలో ఉన్న మొగుళ్లచెరువు నుంచి కాల్వ తీస్తే గ్రామంలోని మైశంబావికుంట, ముత్యాలమ్మకుంట, మాదిగ బావికుంటలు నిండే అవకాశం ఉంటుంది. ఈ మూడు కుంటలు నిండితే ఆయకట్టు సుమారు 550 ఎకరాలు సాగులోకి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ఇరిగేషన్ అధికారులు సందర్శించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

### పది గుంటలే నాటుపెట్టిన



మొగుళ్ల చెరువు కింద నాకు 1.20 ఎకరాల వ్యవసాయ భూమి ఉంటుంది. సాగునీరు వసతి లేకపోవడంతో పది గుంటలే నాటుపెట్టినా. సాగునీరు అందిస్తే పూర్తిగా నాటుపెడుతా. సాగు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

– వడ్డెబోయిన శ్రీశైలం, రైతు

### ఆయకట్టు పెరుగుతుంది



సాగునీరు అందడం లేదు. ముద్దపురం వద్ద రైతులు సాగునీరు రాకుండా అడ్డుకుంటున్నారు. అధికారుల దృష్టికి తీసుకపోయినా పట్టించుకోలేదు. మా గ్రామానికి అరకిలో మీటరు దూరంలో ఉన్న మొగుళ్లచెరువు నుంచి కాల్వను తీస్తే మూడు కుంటలు నిండి ఆయకట్టు పెరుగుతుంది.

– కూరెళ్ల మత్స్యగిరి, రైతు

# నృసింహుడి ఆలయంపై సీఎంకు వివక్ష

- డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



యాదగిరిగుట్టలో మాట్లాడుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంపై సీఎం రేవంత్‌రెడ్డికి ఎందుకింత వివక్ష అని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రశ్నించారు. యాదగిరిగుట్టలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని రూ.1200 కోట్లతో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. కానీ, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 8న స్వామి దర్శనానికి వచ్చి, పులిహోర, దద్దోజనం తిని వెళ్లారే కానీ ఒక్క రూపాయి సైతం ఆలయాభివృద్ధికి కేటాయించలేదని విమర్శించారు. ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యమంటే పేద ప్రజలను ఇబ్బందులు పెట్టడం, ఇండ్లు కూలగొట్టడమేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి భాష, వ్యవహారశైలిని మార్చుకోవాలని హితవుపలికారు. ఆయనకు మంచి బుద్ధి ప్రసాదించేలా చూడాలని శ్రీలక్ష్మీనరసింహస్వామిని వేడుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, యూత్ అధ్యక్షులు ముక్కెర్ల సతీష్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ బాబా, నాయకులు గుండ్లపల్లి వెంకటేష్‌గౌడ్, దావూద్, సీస శేఖర్‌గౌడ్, గడ్డం చంద్రం, దండబోయిన వీరేశం, అంకం నర్సింహ, కొన్యాల నర్సింహారెడ్డి, గ్యాదపాక క్రాంతి, సీస నర్సింహ తదితరులున్నారు.

# తప్పులు లేకుండా వివరాలు సేకరించాలి



ఆలేరురూరల్ : శారాజీపేటలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

**ఆలేరురూరల్ :** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన అశాంలపై చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శనివారం మొదలుపెట్టారు. గ్రామల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి వివరాలు నమోదు చేసుకున్నారు. తప్పులు లేకుండా వివరాలు సేకరించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ అనురాధ పాల్గొన్నారు.

**ఆత్మకూరు(ఎం):** ఆత్మకూరు(ఎం) మండలంలో సమగ్ర ఇంటింటి సర్వేను శనివారం ప్రారంభించారు. మండల పరిషత్ సూపరింటెంట్ ఎలిమినేటి లోకేశ్వర్ రెడ్డి సర్వే ఫారాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. సర్వే ఫారాలు ఆలస్యంగా అందడంతో గ్రామాల్లో కూడా ఆలస్యంగా ప్రారంభించారు.

**యాదగిరిగుట్ట రూరల్:** సమగ్ర కుటుంబ సర్వేను ఎంపీడీవో నవీన్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మండల వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రతీ ఇంటి వద్దకు ఎన్యుమరేటర్ వెళ్లి కటుంబ యజమాని వివరాలను సేకరించారు. మండలంలో 430 కుటుంబ యజమానుల వివరాలను తీసుకున్నట్లు ఎంపీడీవో నవీన్ తెలిపారు. ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.

**చౌటుప్పల్ రూరల్:** మండలంలోని 26 గ్రామపంచాయతీల్లో సమగ్ర కుటుంబ సర్వే మొదలైంది. మండల వ్యాప్తంగా 102 మంది ఎన్యూమరేటర్లు,10మంది సూపర్‌వైజర్లతో సర్వే కొనసాగుతుంది.ప్రభుత్వం నిర్దేశించిన 69 అంశాలకు ప్రజలు సమాచారం ఇస్తున్నట్లు ఎన్యుమరేటర్లు తెలిపారు. శనివారం మండల వ్యాప్తంగా 360 కుటుంబాలను సర్వే చేసినట్లు ఎంపీడీఓ యాకుబ్ నాయక్ తెలిపారు.

**గుండాల :** సమగ్ర కుటుంబ సర్వే పారదర్శకంగా చేపట్టాలని ఏఎస్ఓ శ్రీనివాస్ అధికారులను కోరారు. శనివారం మండలంలోని 20 గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభించారు. బ్రాహ్మణపల్లిలో సర్వేను ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట సర్వే బృందం వేణు, సోఫియా, శ్రీను, సావిత్రి, లక్‌పత్‌నాయక్ పాల్గొన్నారు.

**అడ్డగూడూరు :** మండలంలోని 17 గ్రామాల్లో కులగణన సర్వే ప్రారంభించారు. సర్వేను ఎంపీడీఓ శంకరయ్య పరిశీలించారు. మండలం మొత్తం 293 కుంటుంబాల వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, పాల్గొన్నారు.

**తప్పులు దొర్లకుండా సర్వే నిర్వహించాలి**

**బొమ్మలరామారం :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను తప్పులు దొర్లకుండా నిర్వహించాలని ఎన్యూమరేటర్‌లకు మండల పరిషత్ సూపరిండెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి సూచించారు. మండల కేంద్రంతో పాటు నాగినేనిపల్లి, మైలారం,పెద్ద పర్వతాపూర్, రంగాపూర్, రామలింగంపల్లి గ్రామాల్లో శనివారం జరిగిన సమగ్ర సర్వేని పరిశీలించి మాట్లాడారు.శిరిష, శ్రీహరి, జహంగీర్ పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం:** ఇంటింటి కుంటుంబ సమగ్ర సర్వే శనివారం సంస్థాన్‌పురం మండల వ్యాప్తంగా కొనసాగింది. ఒక్కో ఎన్యుమరేటర్ ఇళ్లను తిరిగి సర్వే చేస్తున్నారు. ఒక్క సర్వే చేయ్యాడానికి 15 నుంచి 20నిమిషాలు సమయం పడుతుందని ఎన్యుమరేటర్‌లు తెలిపారు.

**సర్వేకు సహకరించాలి**

**మోటకొండూర్:** గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర సర్వేకు వస్తున్న అధికారులకు ప్రజలు సహకరించాలనిఎంపీడీఓ ఇందిర అన్నారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహించగా ఆరేగూడెంతో పాటు పలు గ్రామాల్లో జరుగుతున్న సర్వేని పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. కార్యక్రమంలో మండల సూపర్‌వైజర్‌లు, ఎన్యుమరేటర్‌లు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ

**భువనగిరి రూరల్ :** మండలంలోని అంగన్‌వాడీ 2 కేంద్రాన్ని శనివారం భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ఆహారం, గుడ్లు పంపిణీ చేయాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందుతున్న పౌష్టికాహార వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పూలమ్మ, ఆయా భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**కుల గణన సర్వే పరిశీలన**

మండలంలోని అనాజీపురం, నందనం గ్రామాలలో నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కుల గణన సమగ్ర ఇంటి ఇంటి కుటుంబ సర్వేను శనివారం ఆర్డీఓ కష్టారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి, డీఎల్పీఓ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీఓ దినకర్, సిబ్బంది పాల్గొన్నారు.

**రికార్డుల పరిశీలన**

**బీబీనగర్:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాయాన్ని శనివారం భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీధర్ ఉన్నారు.

### ఓటరు నమోదు శిబిరం పరిశీలన



ఓటరు నమోదు శిబిరాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

**ఆత్మకూరు(ఎం):** ఎస్ఎస్ఆర్–2025 కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాను చదివి వినిపించారు. మండల కేంద్రంలోని శిబిరాన్ని తహసీల్దార్ రవికుమార్, ఆర్ఐ మల్లికార్జునరావు పరిశీలించారు. బీఎల్ఓలు నేటి నుంచి రెండు రోజులు పోలింగ్ బూత్‌ల వద్ద అందుబాటులో ఉండాలని సూచించారు.

# చౌటుప్పల్‌లో సీపీఎం జిల్లా మహాసభలు

- జిల్లా కార్యదర్శి జహంగీర్ వెల్లడి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

**చౌటుప్పల్ :** చౌటుప్పల్‌లో డిసెంబర్ 15, 16, 17 తేదీల్లో సీపీఎం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జహంగీర్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో శనివారం నిర్వహించిన ఆహ్వాన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభలతో జిల్లా వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. మహాసభలను విజయవంతం చేసేందుకు 200మందితో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మహాసభలను పురస్కరించుకొని 15వేల మందితో బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షుడిగా చెరుపల్లి సీతారాములు, అధ్యక్షుడిగా జూలకంటి రంగారెడ్డి, ప్రధానకార్యదర్శిగా ఎండి.జహంగీర్, కోశాధికారిగా బూరుగు కృష్ణారెడ్డి,ఎండి.పాష, ప్రచార కార్యదర్శులుగా గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్‌ను ఎన్నుకున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్‌రెడ్డి, సిర్పంగి స్వామి, దోడ యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

**వలిగొండ :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పుసునూరి లింగస్వామి, ఎడవల్లి కిరణ్, ఓరుగంటి స్వామి, ప్రధాన కార్యదర్శిగా ఎక్కల దేవి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా దండ మల్లికార్జున్, సంయుక్త కార్యదర్శిగా ఎదురుగట్ల రాములు, కోశాధికారిగా కొండూరు సత్తయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో క్లెరెం లక్ష్మారెడ్డి, జోగు అంజన్న, శీలం స్వామి, చంద్రబాబు నాయక్, గంధమల్ల బాలయ్య, గంధ మల్లమ్మ, మల్లం వెంకటేశం గౌడ్, బత్తిని రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

### వైజ్ఞానిక ప్రదర్శనలతో ప్రతిభ వెలుగులోకి..

**భువనగిరిటౌన్ :** వైజ్ఞానిక పుదర్శనలతో విద్యార్థుల్లో దాగివున్న గుణాత్మకమైన ప్రతిభ వెలుగులోకి వస్తుందని జీనియస్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం జీనియస్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ మేధస్సును ఉపయోగించి కొత్త ప్రయోగాలు చేయాలన్నారు. కార్యకమంలో ప్రిన్సిపల్ స్వర్ణలత, ఏవో రవి పాల్గొన్నారు.



ప్రదర్శనను పరిశీలిస్తున్న జీనియస్ పాఠశాల కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి

### ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

**భువనగిరిటౌన్ :** జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహిస్తున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ కౌన్సిలర్ నాగరం అంజయ్య పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి రహదారి బంగ్లాలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో బట్టు రామచంద్రయ్య, బర్రె సుదర్శన్, బండారు రవి వర్ధన్, ఈరపక నర్సింహ, జనగాం పాండు ఉన్నారు.

### బీజేపీ సభ్యత్వ నమోదు

**ఆత్మకూరు(ఎం):** మండలంలోని మొదుబావిగూడెంలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కేంద్రం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు లోడి మహేష్, బబ్బురి వీరస్వామి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులపై చర్య తీసుకోవాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

**భువనగిరి క్రైం :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బెదిరించే ధోరణిలో వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు శనివారం డీసీపీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, ఏవీ కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, జనగాం పాండు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### హింసను అంతమొందించేందుకు కృషి చేయాలి

**బీబీనగర్:** సమాజంలో ప్రతి ఒక్కరూ హింసను అంతమొందించడానికి పాటుపడాలని బీబీనగర్ మండలంలోని హిందుస్థాన్ సానిటరీ వేర్ పరిశ్రమ ప్లాంట్ హెడ్ వివేక్ తివారీ కోరారు. మహిళా భద్రత థీమ్‌లో భాగంగా శనివారం పరిశ్రమ స్టాఫ్, కుటుంబ సభ్యులతో కలిసి బీబీనగర్‌లో 5కే రన్ నిర్వహించారు. కార్యక్రమంలో సీమా తివారీ, హెచ్ఆర్ క్రాంతి, జీఎం రవిశంకర్, డీజీఎం రామారావు, మూర్తి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



5కే రన్‌లో పాల్గొన్న పరిశ్రమ హెడ్, స్టాఫ్

### ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలి

**ఆలేరురూరల్ :** పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో చంద్రపుల్లారెడ్డి 40వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మల్లేషం, మంకయ్య, నర్సింహ, కిరణ్‌కుమార్, మల్లేషం, రవి, అయిలయ్య, సదానందం పాల్గొన్నారు.

### చేనేత సంక్షేమ పథకాలను పునః ప్రారంభించాలి




సమావేశంలో మాట్లాడుతున్న గుండు వెంకటనర్సు

**మోత్కూరు :** చేనేత సబ్సిడీ పథకాలను ప్రభుత్వం వెంటనే పునఃప్రారంభించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మోత్కూరులో శనివారం జరిగిన చేనేత కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021లో ప్రారంభించిన త్రిఫ్ట పథకం ఈ సంవత్సరం ఆగస్టు నెలలో ముగిసినందున తిరిగి ప్రారంభించాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు పసునూరి యాదగిరి, పసునూరి రమేష్, రేగోటి శ్రీను ఉన్నారు.

### విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం

**ఆత్మకూరు(ఎం):** మండలంలోని కప్రాయపల్లిలో దుర్గామాత గుడి వద్ద విద్యుత్ స్తంభాన్ని శనివారం గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో స్తంభం పక్కనే దుర్గామాత గుడిమీద పడింది. అధికారులు సందర్శించి విద్యుత్ సరఫరా నిలిపివేసి స్తంభాన్ని పక్కకు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# శిక్షణ తరగతుల కరపత్రం విడుదల




మోత్కూరు: కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

**ఆత్మకూరు(ఎం):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈ నెల 12న జరుగనున్న ఏఐటీయూసీ జిల్లా స్థాయి ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ కోరారు. శనివారం మండల కేంద్రంలో కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కూరెల్ల మత్స్యగిరి, జల్లి రాములు, జక్క దయాకర్‌రెడ్డి, కసరబోయిన సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి**

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈనెల 12న నిర్వహించనున్న ఏఐటీయూసీ జిల్లాస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ కోరారు. పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శంకరయ్య, రాములు, రహమాన్, రామలింగం, నరేష్, యాదయ్య, ఈశ్వర్, స్వామి, లింగస్వామి, నర్సింహ్మ, ముత్తయ్య, బాబు, అయిలయ్య, అర్జున్, ధనమ్మ, సంజీవ, సాయిలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూరు :** చౌటుప్పల్‌లో ఈ నెల 12న జరిగే ఏఐటీయూసీ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎం.డి.ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మోత్కూరులో నిర్వహించిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పుల్కరం మల్లేషం, కూరెల్ల మత్స్యగిరి, జంగ నర్సయ్య, రవి, ఎం.డి. నయిం, నర్సయ్య, జీడయ్య, ఉప్పలయ్య, సాయి, సోమయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదు

- రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు కొలుపుల అమరేందర్



మాట్లాడుతున్న కొలుపుల అమరేందర్

**భువనగిరిటౌన్:** మాజీ సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదని రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు కొలుపుల అమరేందర్ అన్నారు. శనివారం స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వలిగొండ మండలం సంగెం సభలో మాట్లాడిన కాంగ్రెస్ నేతల నోరు శుభ్రం చేయడానికి డేటాయిల్, ఫినాయిల్ సరిపోవన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై నోటికొచ్చినట్టు మాట్లాడడం సబబు కాదన్నారు. మూసీ ప్రక్షాళన చేయాలంటే మొదటగా వికారాబాద్ నుంచి మొదలుపెట్టాలి కానీ ఇక్కడికి వచ్చి ప్రజలను మభ్యపెట్టడం సరికాదన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులు లేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, జనగాం పాండు, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు రాక్యల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఎంఏ రహీం, బబ్లూ పాల్గొన్నారు.

# గోపూజ మహోత్సవం



గోవును పూజిస్తున్న భక్తులు

**భూదాన్‌పోచంపల్లి :** విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలో గోపూజా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవును అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం టీటీడీ పాలకమండలి సభ్యుడు, యుగతులిసి ఫౌండేషన్ చైర్మన్ కొలిశెట్టి శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ మనిషికి గోవు జీవనాధారమని అన్నారు. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మదన్‌గుప్తా మాట్లాడుతూ రోజురోజుకు గోవుల సంఖ్య తగ్గడం ఆందోళనకరమని అన్నారు. గోహత్య చేయకుండా ప్రభుత్వాలు కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్, జిల్లా గోరక్షక్ ప్రముఖ్ బల్ల దుర్వాసులు, రుద్ర పాండురంగ శాస్త్రి, మార్కండేశ్వరస్వామి దేవాలయకమిటీ అధ్యక్షుడు సీత సత్యనారాయణ,అంకం యాదగిరి,యాదగిరి, చక్రాల నర్సింహ, పూల లత, జోగు రవీందర్, దోర్నాల సతీష్‌కుమార్, కస్తూరి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.